25. సంజీవ్ దేవ్ పై వ్యాసం ప్రారంభించి సగం పూర్తి చేసాను.

26. సంజీవ్ దేవ్ వ్యాసం 27 పంపిస్తానని విద్యార్థికి టెలిగ్రామ్ ఇచ్చాను. రాత్రి 11 గంటలకు వ్యాసం పూర్తి చేసాను.

27. సంజీవ్ దేవ్ వ్యాసం లత భ్రాతా ద్వారా మాసులా కు పంపాను. వాళ్ళు ఒక పదిహేను రోజుల సెలవు మీద వెళ్తున్నారు.

31. చాప్లిన్ స్వీయ చరిత్ర చదువుతూ ..

## ఏప్రిల్

3. చాప్లిన్ స్వీయ చరిత్ర చదివాను .

5. చాప్లిన్ ను చదువుతూ ..

11. ఇంగ్లిష్ టాక్ కు పని చేసాను. చాప్లిన్ స్వీయ చరిత్ర చదివాను.

## మే

15. రస్సెల్ రాసిన 'ఫ్రీడమ్ వర్సెస్  ఆర్గనైజేషన్'పుస్తకం  అలెన్ అండ్ అన్ విన్ పేపర్ బ్యాక్ ఎడిషన్ రెండు సంపుటాలు తెచ్చాను. మొదటి సంపుటం చదువుతూ ..

18.  ---.  రస్సెల్ ఫ్రీడమ్ వర్సెస్ ఆర్గనైజేషన్స్ పూర్తయింది.

19.  .... ఎన్ సైక్లోపీడియా చదివాను.

21.   ---.   రస్సెల్ ను ,ఎన్ సైక్లోపీడియా ను చదివాను. 14-5-65 న రజనీ ఇచ్చిన మానవతా వాద వ్యాసాలు ,వాగ్గేయకారుల చరిత్ర చదివాను.

25. ---. బయోగ్రాఫికల్ నిఘంటువు చదివాను.

26. --- ఎఫ్. టి. వుడ్ రాసిన ఇంగ్లీష్ వెర్బల్ ఇడియమ్స్ చదివాను.

30.  --- సంజీవదేవ్ మీద నా వ్యాసాన్ని మెచ్చుకుంటూ గొర్రెపాటి నుండి ఉత్తరం.

31.  --- జె. బి . ప్రీస్ట్ లే ను చదివాను.

## జూన్

1. ప్రీస్ట్ లే ని చదువుతూ ---

2. హెచ్. ఇ. బేట్స్ ను ,స్కాండల్ 64 ను చదివాను.

3. వుడ్ జిమ్ కార్బెట్, ఆరుద్ర పుస్తకం చదివాను .

4. --- లియోనెల్ ఫీల్డన్ స్వీయ చరిత్ర చదువుతూ ..

5. డి . రామలింగం నన్ను గురించి రాసిన వ్యాసం ఉన్న విశ్వవీణ అందింది. కానీ వ్యాసం ఎడిటర్ పేరున ప్రచురించబడింది.

11. ప్రీస్ట్ లే ని చదివాను. డిఆర్ రాసిన నా పుట్టిన రోజు అభినందన విశ్వవీణలో  ప్రచురించిన ఎడిటర్ కోటేశ్వరరావు కు ఉత్తరం రాసాను.

15. ప్రీస్ట్ లే ని చదివాను.

20. విజయవాడ నుండి వచ్చే కొత్త మాసపత్రిక జయశ్రీ కి కథ రాయటానికి కూర్చున్నాను. సాయంత్రం వరకు 6 పేజీలు  రాసాను.

